# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 17 జూలై 2023


## ఘనంగా విరూపాక్షమ్మ జాతర



చిన్నమండెం, జులై 16ప్రభాతవార్త:

మండల పరిధిలోని పడమాటి కోన గ్రామం బోరెడ్డిగారిపల్లి గ్రామంలో శని, ఆదివారాలలో విరూపాక్షమ్మ జాతర అ ంగరంగ వైభవంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా అమ్మవారిని రంగు రంగుల పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. గ్రామ ప్రజలు రాత్రి 10 గంటల ప్రాంతంలో ఊరు చివర కండపురాతికి పూజలు చేశారు. అనంతరం మహిళలు పెద్దఎత్తున బోనాలతో సామూహికంగా బయల్దేరి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి బోనాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఇంటింటికి పొట్టేళ్లను బలిచ్చారు. టిడిపి నియోజకవర్గ నాయకుడు రాంప్రసాద్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాంప్రసాద్‌రెడ్డి వేలాది మందికి విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు నియోజకవర్గం, వివిధ నియోజకవర్గాల నుండి నాయకులు, ప్రజలు వేలాది మంది హాజరయ్యారు.

## ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

పులివెందుల, జూలై 16, ప్రభాతవార్త :



పులివెందుల మండలంలోని రాయలాపురం బ్రిడ్జి దగ్గర ఉన్న వాగులో ఆదివారం ఒంగోలు జిల్లాకు చెందిన మేస్త్రీ రాజు ఈతకు వెళ్లి మృతిచెందారు. పులివెందుల మోడల్‌టౌన్‌లో భాగంగా కూలి పనులు చేయిస్తూ ఈయన మేస్త్రీగా జీవనం కొనసాగి స్తున్నారు. ఆదివారం వాగులో దిగి స్నానం చేస్తుండగా ఒక్కసారిగా నీళ్లల్లో మునిగిపోవ డంతో అక్కడ పలువురు కూలీలు పోలీసు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది అప్రమత్తమై నీటిలో మునిగిపోయిన రాజును వెలికితీసే ప్రయత్నం చేశారు. అప్పటికే రాజు చనిపోవడంతో మృతదేహాన్ని బయటకు తీసి పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

## ఆటో బోల్తా పడి ఇద్దరు, విద్యుత్ షాక్‌తో మరొకరు

## ఐదుగురికి గాయాలు





ఆటో బోల్తాపడి మృతి చెందిన శంకరమ్మ, నరసింహులు



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన అఖిల్ కుమార్ రెడ్డి

ఓబులవారిపల్లె/ మైదుకూరు జులై 16, ప్రభాతవార్త:

కడప-చెన్నై ప్రధాన రహదారి ఓబులవారిపల్లి మండల పరిధిలోని చిన్న ఓరంపాడు పంచాయతీ త్యాగరాజు కాలనీ వద్ద ఆటో బోల్తాపడడంతో నరసింహులు(60), శంకరమ్మ(48)లు మృతి చెందారు. మరో ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయని ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు మృతులు ఇతర కుటుంబ సభ్యులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో మదనపల్లి వద్ద ఉన్న బోయకొండకు గంగమ్మను దర్శించుకునేందుకు టాటా ఏస్ ఆటోలో బయలుదేరగా చిన్న ఓరంపాడు హైవే రోడ్డులో పంజాబీ డాబా ఎదురుగా ట్రాక్టర్ నిలిచి ఉండడంతో ఆటో డ్రైవర్ వెళ్తుండగా లైటింగ్‌తో కనిపించకపోవడంతో తప్పించబోయి పక్కకు నడపడంతో ఒక్క సారిగా ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టడం వల్ల ఈ ప్రమాదం జరగిం దన్నారు. మృతి చెందిన ఇరువురిని శవ పరీక్ష నిమిత్తం రాజంపేటకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

**కటికంవారిపల్లిలో విషాదఛాయలు**

ఒకే ఊరిలో ఇరువురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల బంధువుల రోదనలు మిన్నంటాయి. ఎంతో భక్తి శ్రద్ధల తో అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్తూ ఈ ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని భార్య రోధించడం పలువురిని కంటతడిపెట్టించింది.

మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నయ్యగారిపల్లెలో ఆదివారం కరెంట్ షాక్ తగిలి బాలుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన శ్రీయపు రెడ్డి సుధాకర్ రెడ్డి కుమారుడు అఖిల్ కుమార్ రెడ్డి(13) ఆడుకుంటూ పొరపాటున పశువుల పాక వైపు వెళ్ళాడు పశువులు బయటకు వెళ్ళకుండా పాకకు జాలే వేసు కున్నారు.పాకకు వేసిన జాలే కు అప్పటికే కరెంటు తీగలు తగలడం గమనించని అఖిల్ పొరపాటున జాలే తగిలడంతో కరెంట్ షాక్ కొట్టి అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు.సుధాకర్ రెడ్డికి ఒక కూతురు (15) ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు మైదుకూరు లిటిల్ స్కాలర్ స్కూల్‌లో చదువుతున్నాడు. ఒక్కగానొక్క కుమారుడు మరణించడంతో ఆ తల్లి తండ్రులు తట్టుకోలేక పోతున్నారు.

# కొండెక్కిన కూరగాయల ధరలు

**టమోటాను మించి మిర్చి కిలో రూ.170**

**సామాన్యునికి అల్లంతదూరాన కూరగాయలు**





మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :

కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. సామాన్యునికి అందుబాటులో లేని విధంగా కూరగాయల ధరలు ఆకాశానంటుతున్నాయి. టమోటా కిలో రూ.140 ధర పలుకుతుంటే, దానికి మించి మిరపకాయలు కిలో రూ.160నుంచి 170లు ధర పలుకుతోంది. అల్లం కిలో రూ.300నుంచి 400ల వరకు ధర పలుకుతోంది. సామాన్యుడు కొనలేని స్థితిలో కూరగాయలు ఉంటున్నాయి. కూరగాయల మార్కెట్‌కు వెళ్ళాలంటేనే ప్రజలు బెబెలెత్తుతున్నారు. ఏ కూరగాయ తీసుకోవాలన్నా కిలో రూ.80లనుంచి 100పైమాటే. బంగారును తలపించేలా కూం‌గాయలు ధరలు ఉండడం వల్ల సామాన్య ప్రజలు కొనుగోలు చేసేది నిలిపి వేశారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు వినియోగ దారులు ఆవేదన చెందుతున్నారు. కూరగాయల పంటల సాగు దిగుబడి తక్కువుగా ఉండ డం వల్లే ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబు తున్నారు. బయట నగర ప్రాంతాల్లో కూరగాయలకు డిమాండ్ ఉండడం వల్ల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇక శ్రావణమాసం నెలలో కూరగాయలు మరింత ధరలు పెరిగే అవకాశం ఉందంటూ పలువురు చెబుతున్నారు. టమోటా మార్కెట్‌యార్డులో ఆదివారం పదికేజిల టమోటా బాక్స్ మొదటి రకం రూ.1360 నుంచి 1400ల వరకు ధర పలికింది. సాధారణంగా మార్కెట్ యార్డుకు 600నుంచి 900 మెట్రిక్ టన్నులు వచ్చేవి. అలాంటివి కేవలం 397 మెట్రిక్ టన్నులు మాత్రమే టమోటాలు రావడం జరిగింది. పట్టణంలోని డైలీ మార్కెట్‌లో పచ్చిమిరపతో పాటు బీన్స్, కాకర, అలసంద, వంకాయ, బెండ, బీరకాయలు ధరలు కూడా అకాశానంటుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధం గా ధరలు పెరగడంతో ఎటుచూసినా కూరగాయల ధరల గురించే పట్టణ వాసులు చర్చించుకొంటున్నారు. సోషల్‌మీడియాలో కూడా టమోటా ధరలు గురించి అధికంగా పోకస్ అవుతుండడం వల్ల టమోటా దేశంలోనే చర్చనీయాంశంగా మారింది. శుభకార్యాలు లేనప్పుడే ధరలు ఇలా ఉంటే ఇక శుభాకార్యలు ప్రారంభం అయితే ధరలు ఏమాత్రం ఉంటాయంటూ పలువురు చెబుతున్నారు.

# నేరాల నియంత్రణకు కృషి చేయండి : డిఎస్‌పి కేశప్ప

మదనపల్లెక్రైం, జులై 16 ప్రభాతవార్త:



నేరాల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలని డిఎస్‌పి కేశప్ప పేర్కొన్నారను. ఆదివారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో సబ్‌డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐ, రైటర్స్, కోర్టు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారుర. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఎర్రచందనం, నాటుసారా, కర్నాటక, మద్యం, వ్యాపారంపై నిఘా ఉంచామన్నారు. ఈ కేసుల్లోని పాత నేరస్తులను బైండోవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరుపరచాలన్నారు. దీంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో కెమరాలు ఏర్పాటు చేసుకుంటే చోరీలు నియంత్రణ తగ్గుతాయన్నారు. పోలీస్‌స్టేషన్‌ల పరిధి లో నేరాల నియంత్రణకు చొరవ చూపాలన్నారు. నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఏదైనా ఘటన చోటు చేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందులోభాగంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

## పలుచోట్ల ఎర్రచందనం దుంగలు స్వాధీనం... 20 మంది స్మగ్లర్లు అరెస్ట్

రాజంపేట అర్బన్, జులై 16 ప్రభాతవార్త



అన్నమయ్య, కడప, తిరుపతి జిల్లాల్లో ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు బృందాలు దాడులు నిర్వహించాయి. ఎర్రచం దనం దుంగలతో పాటు 20 మంది తమిళ స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు సెక్షన్ చాకిరేవు కోనలో కూంబింగ్ నిర్వహించారు. సానిపాయ రేంజిలో దిన్నెల ఫారెస్ట్ బీట్‌లో నిషేదిత అటవీ ప్రాంతానికి చిట్టికురవ రస్తాకోన సమీపంలో స్మగ్లర్లు కనిపించారు. అలాగే గోపవరం పిపి కుంట రిజర్వు ఫారెస్ట్‌లో కూంబింగ్ నిర్వహిస్తుండగా బ్రాహ్మణపల్లె వద్ద ఎర్రచందనం దుంగలు మోసుకెళుతున్న స్మగ్లర్లను చుట్టు ముట్టారు. పిపికుంటకు చెందిన శివ, ఓబులేశు, చెన్నయ్యల నుంచి 19 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. చింతలకుంట ఫారెస్ట్ బీట్‌లో బీడి బావి సెక్షన్‌లో కూంబింగ్ చేస్తుండగా ఎర్రచందనం దుంగలు మోసుకెళుతున్నవారిని పట్టుకున్నారు. నందలూరు మండలానికి చెందిన కనకదుర్గయ్య, రాజంపేట మండలానికి పి.వెంకటేశ్, కోడూరు మండలానికి చెందిన పరశురాంలను అరెస్ట్ చేసి 13ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.






## నాగసానిపల్లెలో నాకాబంది



ఖాజీపేట జులై 16, ప్రభాతవార్త

ఖాజీపేట ఎస్సైగా రాజరాజేశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల శాంతి భద్రతల విషయంలో, అసాంఘిక కార్యకలాపాల అణచివేతలో ప్రత్యేక శ్రద్ధతో దూసుకెళ్తున్నారు.ఆదివారం నాడు తెల్లవారుజామునే నాగసాని పల్లెలో ఎస్ఐ రాజరాజేశ్వర రెడ్డి తన సిబ్బందితో కలిసి నాకా బందీ నిర్వ హించారు. గ్రామంలో మూల మూలన తిరుగుతూ సోదాలు నిర్వహిం చారు. తర్వాత గ్రామంలో పాత కేసులు ఉన్న వారిని పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహిం చారు. గ్రామస్తులతో విడిగా మాట్లాడి పలు సూచనలు చేశారు అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో ఎస్ఐ రాజరాజేశ్వర రెడ్డి చర్యల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్

**- ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి**

కడప వైద్యవిభాగం, జులై 16, ప్రభాతవార్త:




ఏపీ ఎస్టీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం కడప ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నఉంచి ఇప్పటి వరకు ప్రభుత్వం దగ్గరకు అనేక ఉపాధ్యాయ సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అవుట్‌సోర్సి ంగ్, కాంట్రాక్టు బేసిస్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఎంతో మంది జీవితంలో వెలుగు నింపిం దన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు కూడా ఇప్పించడం జరిగిందన్నారు. ఎన్నో రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సమస్యలను కొలిక్కి తెచ్చి ఎంఈవో 1, 2 ద్వారా పరిష్కరించి వారికి ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నాడు-నేడు ద్వారా బడులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ముందుందన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులను, విద్యను, పోషకాలను అందిస్తోందన్నారు. 12వ పీఆర్సీ ద్వారా ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్ అందేలా కృషి చేస్తామన్నారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. 12వ పీఆర్సీ కమిటీ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్ 42శాతం తప్పకుండా ప్రకటించాలన్నారు. సమావేశంలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డా.సుదర్శన్‌రెడ్డి, బాటనీ లెక్చరర్లు శ్రీకాంత్‌రెడ్డి, ఏపీ ఎస్‌టీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బ రాజు యాదవ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళీ, మహిళా అధ్యక్షులు రామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పాల్గొన్నారు.






**-: లోపలి పేజీల్లో :-**


వైయస్ఆర్ జిల్లా రచయితల సంఘం ఆవిర్భావం II లో

ప్రభుత్వ పాలనకు వందశాతం మార్కులు II లో

మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత IV లో

## ప్రభుత్వ పాలనకు వందశాతం మార్కులు

### గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి జులై 16, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ పాలనకు ప్రజలు వందశాతం మార్కులు వేస్తున్నారని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మున్సిపాలిటీలో 20,21 వార్డులలో మూడవ రోజు గడప గడప కు మన ప్రభుత్వంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరిగి పథకాల అమలును మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, సివిల్ సప్లైస్ స్టేట్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, నాయకులు జయరామిరెడ్డి, మహేష్ రెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి వివరిం చారు. చంద్ర వీధి,నాయక్ వీధి, బాలాజీ వీధి, మానస రెస్టారెంట్ 1 అండ్ 2 వీధులు, రాజు స్కూల్ బ్యాక్ సైడ్, విష్ణేశ్వర్ కాలనీ, ఎల్ ఐ సి కాలనీ వీధులలో గడప గడపను సందర్శిస్తూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేక మయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి పథకాలు అందేలా అధికారులను ఆయన ఆదేశించారు.

**హాకీ క్రీడాకారులకు చేయూత**

నియోజక వర్గంలోని హాకీ క్రీడాకారులుకు చేయూత నందిస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాజు స్కూల్‌కు ఎదురుగా హాకీ కోచ్, సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుచున్న హాకీ క్రీడాకారులుతో శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. రాయచోటి పట్టణంలో జూనియర్ కళాశాల ఆవరణంలో క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకోవాలని, నక్కావాండ్లపల్లె సమీపంలో నిర్మితమవుతున్న క్రికెట్ స్టేడియం త్వరలో అందుబాటులోకి వస్తుందని క్రీడాకారులకు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, వైస్ ఎంపిపి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జానం రవీంద్ర యాదవ్, షబ్బీర్, పల్లా రమేష్, రియాజ్, జిల్లా అధికార ప్రతినిధి విజయ భాస్కర్, అమర నాధ రెడ్డి, అనీల్ రెడ్డి, గంగిరెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, మాధవరం రమేష్ రెడ్డి, షిరిడీ సాయి మహిళా కళాశాల డైరెక్టర్ మనోజ్ రెడ్డి, శంకర్ రెడ్డి, నరేష్‌కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, నాయకులు బార్ శిద్దారెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, బిదినెమల నరసింహులు, కొత్తపల్లె ఇంతియాజ్ పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి గుడికి ఏడాది పూలమాల ఇస్తా

### – చింతం దేవానందరెడ్డి

రాయచోటి, జులై 16ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంకే రామాపురంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి సంవత్సరం పాటు పూలమాల సమర్పిస్తానని చింతం ఆనందంరెడ్డి తెలిపారు. చింతం దేవానంద రెడ్డి ప్రతిదినం పూజా కార్యక్రమాలకు పూలమాల కావాలని చింతం దేవానందరెడ్డిని విజయభాస్కర్ అడిగిన వెంటనే నేను పూలమాల ఇస్తా నని అమ్మ వారికి మాల ఇచ్చే భాగ్యం కల్పిస్తే ఏడాది పాటు నేను ఇస్తా నన్నారు. దేవా నందరెడ్డి లాగా మరికొంతమంది దాతలు ముందుకు వస్తే గుడిని ఇంకా అభివృద్ధి చేయవచ్చుని శిబ్యాల విజయభాస్కర్ అన్నారు. చింతం దేవానాందరెడ్డి అమ్మ వారికి ఏడాది పొడవునా పూలమాల సమర ్పణకు ముందుకు వచ్చారు. వారికి వారి కుటుంబానికి అమ్మవారి దీవెనలు ఎల్లవేళ్లలా ఉండాలని కోరుకుంటూ వారిని దుశ్శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మార్కాపురం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శిబ్యాల విజయభాస్కర్, గౌరవాధ్యక్షులు పురుం బాలాజీ, గౌరవ సలహాదారు కొయ్యగుర చంద్రమోహన్, ఆలయ కమిటీ సభ్యులు మందపల్లి వెంకటరమణ, రమేష్, లక్ష్మీ నారాయణ, రఘుపతి పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన జడ్పీ చైర్మెన్

సుండుపల్లి, జులై 16ప్రభాతవార్త:



పతి_వాడ్లపల్లి వైఎసార్‌సిపి నాయకుడు యరపురెడ్డి ఆరాంరెడ్డి తండ్రి పెద్ద ఖర్మకు ఆదివారం వెళ్లి జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆయన తండ్రి యర్రపురెడ్డి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వీరబల్లి వైసిపి నాయకులు గాలివీటి విజయసాగర్‌రెడ్డి, వీరబల్లి మండల్ ప్రెసి డెంట్ రాజేంద్రనాథ్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబుకు సన్మానం



చిన్నమండెం, జులై 16ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తెలుగు యువ త అధ్యక్షుడు తౌహిద్ ఖాన్ జ్యూస్ సెంటర్‌లో రాష్ట్ర తెలుగు యువత అధ్య క్షుడు శ్రీరామ్ చినబాబును తెలుగు యువత కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి తెలుగు యువత నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తాహిద్ ఖాన్, తెలుగు యువత నాయకులు రాంప్రసాద్‌రెడ్డి నాయుడు, దొరస్వామినాయుడు, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు షాగీర్, సైఫుల్లా ఖాన్, ఎర్రయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి గౌరవంతో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించారు

పోరుమామిళ్ల రూరల్ జులై 16, ప్రభాతవార్త

పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. తథానాంతరం ఆవాజ్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి. చాంద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చారనే గౌరవంతో ఆయన కుమారుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ లందరూ ఓట్లు వేసి 151 స్థానాల్లో గెలవడానికిముస్లీమ్ లు పాత్రధారులు అయ్యారన్నారు, వారి తండ్రి లాగే ఈయన కూడా ముస్లింల ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కొత్త పథకాలు ఇస్తారనీ చాలామంది భావించారన్నారు. అయితే అటువంటి కొత్త పథకాలు ఏవి రాకపోగా గత కాలంలో మైనార్టీల సంక్షేమానికై అమలు జరుగుతున్న పాత పథకాలన్నింటిని ఈ ప్రభుత్వం నిలిపేసి ముస్లిం యువకులకు స్వయం ఉపాధి ఇచ్చే రుణాలు రోష్ని పథకం లాంటిది పథకాలు , మైనార్టీ మహిళా గ్రూపులకు ఆర్థిక సహాయం, షాది ఖానా నిర్మాణం ,మసీదులరి పేర్లు , రంజాన్ తోఫా, ఉర్దూ భాష అభివృద్ధి, మైనార్టీ విద్యా సంస్థలకు గ్రాండ్స్ ఇన్ ఎయిడ్, విదేశీ విద్యా పథకం, లాంటి పథకాలన్నీ ,ఈ ప్రభుత్వంలో నిలిపివేయబడ్డాయి మైనార్టీ సంక్షేమ శాఖ నిధులు లేక ఒట్టిపోయిందన్నారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీ ప్రజలు కదలి ప్రభుత్వ పై ఒత్తిడి తెచ్చి ఈ సంస్థలో కాపాడుకోలేక పోతే ఆస్తులు మిగలవు ఏ ప్రభుత్వం వచ్చినా ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగాాడుకుంటున్నారన్నారు. హక్కుల సాధన కోసం ఈనెల 24న సోమవారం ఉదయం 10 గంటలకు విజయవాడలో అలం కార్ థియేటర్ ధర్నా చౌక్ నందు ధర్నా జరుగునని కడప జిల్లాలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులందరూ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ నాయకులు అన్వర్ భాష, ఖాదర్ భాష , మస్తాన్, బడే పీరా , మహబూ పీర్, మహబూబ్ బాషా , ఆవాజ్ మహిళా నాయకురాలు గౌసియా బేగం, పోరుమామిళ్ల ఆవాజ్ నాయకులు మస్తాన్, నన్నే పీరా తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ జిల్లా రచయితల సంఘం ఆవిర్భావం



వైవీయూ జులై 16, ప్రభాతవార్త

జిల్లాలోని సాహితీవేత్తలతో, సాహిత్యాభిమానులతో వై.యస్.ఆర్. జిల్లా రచయితల సంఘం'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రముఖ కథారచయిత షేక్‌హుస్సేన్ సత్యాగ్ని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆయన పలువురు సాహితీవేత్తలతో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సమావేశం నిర్వహించి వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కొత్త సంస్థ ద్వారా విద్యార్థులకు సాహిత్యాన్ని చేరువ చేయడం, యువ రచయితలను ప్రోత్సహించడం, మహాసభలు జరిపి ప్రజల్లో సాహిత్యోత్సాహాన్ని నింపడం, రచయితల శిక్షణ తరగతులు నిర్వహించడం, సాహితీ సదస్సులను నిర్వహించడం, మాతృభాష ఔన్నత్యాన్ని తెలియజేయడానికి కృషి చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తదనంతరం షేక్‌హుస్సేన్ సత్యాగ్ని వై.యస్.ఆర్. జిల్లా రచయితల సంఘం కార్యవర్గాన్ని ప్రకటిస్తూ గౌరవ సలహాదారులుగా డా? నరాల రామారెడ్డి, డా.పి.సంజీవమ్మ, అలపర్తి పిచ్చయ్య చౌదరి, సత్తార్ ఫైజీ, గౌరవా ధ్యక్షులుగా షేక్‌హుస్సేన్ సత్యాగ్ని, అధ్యక్షులుగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షులుగా డా.గానుగపెంట హనుమంతరావు, డా? చింతకుంట శివారెడ్డి, కార్యదర్శులుగా జింకా సుబ్రహ్మణ్యం, డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులుగా డా.తుమ్మలూరు సురేష్‌బాబు, షేక్ షబ్బీర్, కోశాధికారిగా డా.కొప్పోలురెడ్డి శేఖర్‌రెడ్డి, సభ్యులుగా డా.జి.వి.సాయిప్రసాద్, డా.అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డా.పెద్దిరెడ్డి నీలవేణి, డా.తవ్వా వెంకటయ్య, డా.పాలెం వేణుగోపాల్, డా.వెల్లాల వేంకటేశ్వరాచారి, డా.ఎస్.రాజగోపాల రెడ్డి, డి.కె. చదువుల బాబు, శింగల్‌రెడ్డి ఈశ్వరరెడ్డి, మరకా సూర్యనారాయణ రెడ్డి, కొండూరు జనార్దన రాజు, డా? కోడూరు స్వతంత్రబాబు వ్యవహరిస్తారన్నారు. దీని రిజిస్ట్రేషన్ త్వరలో పూర్తి చేస్తామని, ఈ ఏడాది చివరలో మహాసభలు నిర్వహిస్తామన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరిక

ఖాజీపేట జులై 16, ప్రభాతవార్త



ఎన్నికల తరుణం ముంచుకొస్తున్న వేళలో ఖాజీపేట మండలంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం మొదలైంది. మండలంలో నాగసానిపల్లెలో వైకాపా నుండి దాదాపు 100 కుటుంబాలు టిడిపి ఇన్చార్జి సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు.ఆదివారం నాడు మైదుకూరు తెలుగుదేశం ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్‌ని తప్పేట్లు , మేళ తాళాలు బాణాసంచాతో ఘన స్వాగతం పలికి పార్టీ మారారు.పార్టీ మారిన వారిలో వైసీపీ నాయకులు నాగరాజు ,పెద్ద పుల్లయ్య. వెంకట పద్మ ,సోమ్లానాయక్ మరియు వారి అనుచరులున్నారు. వారందరినీ పుట్టా సుధాకర్ యాదవ్ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 16 నెలలు జైల్లో ఉండి 16 నెలలు పాదయాత్ర చేసి ఒక అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని, వైకాపా ప్రభుత్వంలో అరాచకం దొంగ కేసులు బెదిరింపులుఎక్కువయ్యాయని ఆరోపించారు. మరోసారి వైసిపి దొంగ ఓట్లతో గద్దెనెక్కాలని ప్రయత్నం చేస్తోందని ,ప్రతి బూతులో టీడీపీ నాయకులూ జాగ్రత్తగా ఉండి టీడీపీ ఓట్లను కాపాడు కోవాలని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుండి అధికార పార్టీలోకి వలసలు వుంటాయని కానీ వైకాపా రాక్షస పాలనలో అధికార పార్టీ నుండి తెలుగుదేశంలోకి చేరుతున్నారని , ఈ చేరికలు రానున్న రోజుల్లో మరిన్ని ఉంటాయని, నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా అందరిని కలుపుకొని గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఖాజిపేట మండల అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, నాగ శివ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ చంద్ర నాయుడు, మైదుకూరు మండల టీడీపీ అధ్యక్షులు భీమయ్య, పుట్టా ప్రభాకర్, మిల్లు శీను, నాగసానిపల్లె కు చెందిన వెంకట సుబ్బయ్య, గురు ప్రసాద్, సుధాకర్, నాయక్, జంబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఎన్ఆర్టీఎస్ సేవలు ప్రశంసనీయం..

కడప కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:



ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్ఆర్టీఎస్ సభ్యులు, వైకాపా కన్వీనర్లు, కమిటీ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి అన్నారు. తన కుటుంబ అవసరాలు, తన పిల్లల భవిష్యత్తు కోసం వైఎస్ఆర్ జిల్లా కమలాపురానికి చెందిన షేక్ మౌలాలి నాలుగేళ్ల క్రితం ఒక కంపెనీలో పని చేసేందుకు కువైట్ వెళ్లారని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలి యాస్ పేర్కొన్నారు. కంపెనీలో పని ఎక్కువగా ఉండడం, జీతాలు సరిగా ఇవ్వక పోవడంతో కంపెనీ నుంచి మౌలాలి వెళ్లిపోవడం జరిగింది. కంపెనీ నుంచి మౌలాలి పారిపోయాడని కేసు పెట్టి అకామా (రెసిడెన్సీ) రిన్యువల్ చేయలేదని తెలిపారు. షుగర్, బీపీ ఎక్కువ పెరగడంతో అనారోగ్యంతో మౌలాలి బంధువులు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మౌలాలి సమస్యను పరిష్కరించాలని కువైట్ ఏపీ ఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిని ఎమ్మెల్యే కోరారు. భారత రాయబార కార్యాలయం అధికారుల తో మాట్లాడి అవుట్ పాస్ పోర్ట్ తయూరు చేయించి మౌలాలికి అందించారు. కమిటీ సభ్యుల సహకారంతో టికెట్ కోసం రూ.20వేలు వితరణ అందించారు. మౌలాలికి 20 రోజుల పాటు వసతి, భోజన సౌకర్యాలు కల్పించారు. శనివారం కువైట్ నుంచి ఇండిగో విమానంలో చెన్నైకి ఆదివారం సురక్షితంగా చేరారు. ఎమ్మెల్యే రవిరెడ్డి, ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో పి.హేమలత, రాణి, డైరెక్టర్ ఇలియాస్, కువైట్ వైకాపా కన్వీనర్ బాలిరెడ్డి, కువైట్ సభ్యులకు మౌలాలి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధంగా ప్రభుత్వ భవనాలు

రైల్వేకోడూరు రూరల్, జులై 16 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపిడిఓ ప్రాంగణంలో విలేజ్ క్లీనిక్, సచివాలయం, పలురకాల ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేశా రు. ముఖ్యంగా ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో అత్యాధునిక హంగులతో కోట్లాది రూపాయలు వెచ్చించి దాదాపు 6 ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించారు. ముఖ్యంగా వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి నేతృత్వంలో నాణ్యతలో ఎటువంటి రాజీలేకుండా సర్వాంగ సుందరంగా నిర్మించారు. త్వరలోనే వీటన్నిం టిని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## రైతును వ్యాపారస్తుడిని చేయడమే ధ్యేయం

వీరపునాయునిపల్లె, జూలై 16, ప్రభాతవార్త



రైతును వ్యాపారస్థుడిని చేయడమే ధ్యేయం ఆర్‌ఎం కిసాన్ సెంటర్ వ్యవస్థాపకుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వీరపునాయునిపల్లె మండలంలోని ఎన్.పాలగిరిలో ఆదివారం ఆర్‌ఎం కిసాన్ సెంటర్‌ను కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి, ఉద్యానసలహాదారుడు ప్రసాద్‌రెడ్డి, తదితరులు ప్రారంభించారు. ఈ సంద్భంగా వ్యవస్థాపకుడు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం ప్రతిభ బయోటెక్‌ను స్థాపించి 60మంది ఉద్యోగులతో వ్యవసాయాధారిత ఉత్పత్తులను రైతులకు అందిస్తూ నేడు ఆ సంస్థలో సుమారు 700మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. అధునాతన పరికరాలతో అగ్రి టెస్టింట్ ల్యాబ్ అందుబాటులో ఉందని, రైతులు తమ వ్యవసాయ పొలాలకు సంబంధించిన మట్టి, నీరు, ఎరువుల ఆయా భూములకు సరిపడే విధంగా పరీక్షలు చేసి సలహాలు ఇస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శనివారం 100మంది రైతులకు అన్ని వసతులు కల్పిస్తూ భోజన వసతి కూడా ఏర్పాటు చేసి వ్యవసాయంపై అధునాతన విధానాలు ఏయే పంటలకు ఏవేవి అవసరం, అత్యధిక లాభాలు పొందవచ్చు అనే అంశాలపై తరగతులు నిర్వహిస్తామన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలిన ప్రభుత్వాలు

కడప ఎడ్యుకేషన్, జులై 16, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని రాబోవు ఎన్నికల్లో నిరుద్యోగులు యువకులు, మేధావులు ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందర్‌రామరాజు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ పేద ప్రజల అభివృద్ధికి అడ్డంగా మారి దేశ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో సామాన్యుడి గ్యాస్ పొయ్యి కొనలేని దుస్థితిలో ఉన్నారని మరో పక్క విద్యుత్తు సంస్కరణ బిల్లు పేరుతో రైతులను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే ఐదు సంవత్సరాలు అవు తున్న కూడా ఇంత వరకు ఒక్క పోస్టులను కూడా భర్తీ చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. రాయలసీమ ప్రజలకు వరమైన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా రాయల సీమ ప్రజానీకాన్ని మోసం చేశాయని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి జీవన ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ సీనియర్ నాయకులు గంగులయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, పవన్‌కుమార్, సునీల్‌కుమార్, రామాం జనేయులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ఆధునిక నాగరికతకు సంకేతం

### ఎల్ఐసి ఎస్.డి.ఎం. గిరిధర్

కడప జులై 16, ప్రభాతవార్త



మొక్కలు నాటడం, సంరక్షించడం ఆధునిక నాగరికతకు సంకేతమని ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. ఎల్ఐసి సెంట్రల్ ఆఫీస్ నిర్దేశం మేరకు డివిజన్‌లో అన్ని కేంద్రాల్లో చేపడుతున్న మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆయన లాంఛన ప్రాయంగా కడపలో స్వయంగా మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, సామాజిక, పాలనాపరమైన కార్యకలాపాల్లో భాగంగా ఎల్ఐసి 'ప్లాంట్ ఎ లైఫ్' కార్యక్రమానికి పిలుపు నిచ్చిందని అన్నారు. నేటి కాలంలో ఒక సంస్థ గొప్పతనాన్ని కేవలం ఆ సంస్థ వ్యాపార కార్యకలాపాలను బట్టి మాత్రమే నిర్ణయించరని అన్నారు. ఆ సంస్థ భవి ష్యత్ తరాల ప్రయో జనాలకు, భద్రతకు ఏ మేరకు కట్టుబడి పని చేస్తోందన్న విషయం కూడా పరిగణనలోకి తీసుకుంటారని అన్నారు. ఆ ఈ ప్రమాణాల రీత్యా ఎల్ఐసి బాధ్యతా యుత మైన పాత్ర పోషిస్తోందని అన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడం వల్ల జరిగే నష్టాలు, పరిణామాలు అందరికీ ప్రస్తుతం తెలుసని అన్నారు. పర్యావరణ క్షీణతను ఆధునిక తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు ప్రపంచం ఎదుర్కొం టున్న అతికొద్ది పెద్ద ప్రమాదాల్లో ఒకటని చెబుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సంస్థలుగా, ప్రజలుగా మొక్కల పెంప కాన్ని ఉద్యమ స్థాయిలో చేపట్టాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో లిడివిజనల్ మేనేజర్లు సత్యప్రసాద్, సత్య శ్రీనివాస్, అధికారులు శ్రీనివాస్, పద్మజ, వెంకటకృష్ణ, విజయకుమార్‌రెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి ఎల్ఐసి ఆఫీసర్ ఎ.వి.రమణ, స్టేట్ ఫైనాన్స్ కార్పొ రేషన్ బ్రాంచి మేనేజర్ జి. గోపాల్, సి.అనంతరాజు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో మంగళ చండీ హోమం

ప్రొద్దుటూరు అర్బన్ జులై 16, ప్రభాతవార్త



ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో శని త్రయోదశి మాస శివరాత్రి సోమావతి అమావాస్య విశేష పుణ్యతిధుల సందర్భముగా ఆదివారము అమ్మవారిశాలలో మహా లింగార్చన, సప్తశతి చండీ పారాయ ణము, విశేష రుద్ర హోమ సహిత మంగళ చండీ హోమ కార్యక్రమములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుసెట్టి రామ్మోహన్‌రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, సివి సురేష్ పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్‌లో 28వ ఉచిత వైద్య శిబిరం





ప్రొద్దుటూరు అర్బన్ జులై 16, ప్రభాతవార్త

ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజలకోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు.ఆదివారం నాడు ఇరవై ఎనిమిదవ (28వ) ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 48 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 20 మందికి ఉచితంగా ఇసిజి మరియు 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హరిత 36మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : మదన్‌రెడ్డి

వీరబల్లి జులై 16, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నానని రాజంపేట నియోజకవర్గ నాయకుడు గాలివీటి. విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) తెలిపారు. ఆదివారం మండలం లోని వంగిమళ్ళ కాస్పాలో ఇటీవల నూతనంగా ఏర్పాటు నిర్మించిన ఎల్లమ్మ తల్లి జాతరకు జిల్లా పరిషత్ చైర్మన్ అకెపాటి.అమర్నాథ్ రెడ్డితో కలసి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నాయకులు కల్లూరి బాబు, రమేష్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొని రాజంపేట నియోజక వర్గం లోని ప్రజలు సబీక్షంగా ఉండాలని కోరుకున్నా నన్నారు. గుడిలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రార్థన చేశారన్నారు. అనంతరం వారు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు తాటిగుట్ల నాగిరెడ్డి జడ్పిటిసి శివరాం మని రాజు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్

### ఎస్ఐ ఘన మద్దులేటి

మైదుకూరు జులై 16, ప్రభాతవార్త



మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఎస్.ఐ ఘన మధులేటి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ ల్లో త్రాగి వాహనాలు నడిపినవారిని అలాగే శిరస్త్రావణం లేని వారిని పోలీసు స్టేషన్ కు పిలిచి చలానతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చారు ఎస్.ఐ ఘన మధులేటి. ఈ తనిఖీ ల్లో ఎస్.ఐ ఏ.వి రమణ మరియు పోలీస్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించాలి

### ఏపియుయస్ అధ్యక్షుడు రమణారెడ్డి

రాయచోటి జులై 16, ప్రభాతవార్త



ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపియుయస్), అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కే.రమణా రెడ్డి అన్నారు. రాయచోటి లోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సమాజంలో ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించేందుకు దోహదపడే ఉపాధ్యాయులను దేశభక్తి పరులుగా తీర్చి దిద్దేందుకు పని చేస్తూ ఉంటుంది అని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అఖిల భారత స్థాయిలో ఏబిఆర్ఎస్ఎంకు అనుబంధంగా జాతీయస్థాయిలో పనిచేస్తూ ఉన్న ఏకైక అతిపెద్ద సంఘంగా ఉంది అని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మంద నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం పదోన్నతులు బదిలీల ద్వారా వచ్చిన ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేసి త్వరగా జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మధుమతి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అమోఘమైనదని అభినందనీయమని కావున సమాజ అభ్యున్నత కోసం పాటుపడే వారిలో మహిళల పాత్ర పెరగాలని వారు కోరారు. అనంతరం తిరుపతి విభాగ ప్రముఖ శ్రీ రెడ్డప్ప మాట్లాడుతూ సమాజంలో విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయని వాటిని పెంపొందించవలసిన కోసం ఉపాధ్యాయుల కృషి చేయవలసిన అవసరం ఉందని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల మాటే వింటారని వారు తెలిపారు. అనంతరం గురు వందన కార్యక్రమం లో భాగంగా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులు పనింద్ర రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైట్, రామాంజనేయరెడ్డి ,ఎంపీపీ ఎస్ మాసాపేట, రామునాయుడు ఎంపీపీ ఎస్ ,ఎర్రగుంట్ల, సంబేపల్లి మండలం, నాగేశ్వర్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవికంపల్లె, సంబేపల్లి మండలం, కవిత, ఎంపీ యుపిఎస్ వెలుగల్లును సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి డి రామేశ్వర్, జిల్లా సహాయ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కే నరసింహులు, జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితర ఉపా ధ్యాయులు ఆపస్ నాయకులు పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డి కొట్టాలులో కార్డన్ అండ్ సర్చ్

ప్రొద్దుటూరు క్రైం, జులై 16, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు త్రీటౌన్ పరిధిలోని సుబ్బారెడ్డి కొట్టాలు పరిసర ప్రాంతాల్లో ఆదివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సీఐ నారాయణ యాదవ్, సిబ్బంది అనుమానాస్పద ప్రదేశాల్లో అణువణువు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ శాంతిభద్రత లకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానా స్పద వ్యక్తులు, పరిస్థితులు ఉంటే సమాచారం తెలపాలని ప్రజలకు సూచించారు.

## డెమో ఫిల్మ్ 'ఉల్ఫ్' పోస్టర్ ఆవిష్కరణ




కడప వైద్యవిభాగం, జులై 16, ప్రభాతవార్త:

నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద ఉన్న మిస్టర్ వి ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం అఫ్జల్ భాయ్ దర్శకత్వంలో ద బీచ్ హౌస్ ఫేం పవన్ హీరోగా నటించిన డెమో ఫిల్మ్ ఉల్ఫ్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ నటుడు షా ఫిల్మ్ సంస్థ వ్యవస్థాపకులు పెద్ద పులి భరత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా నేషనల్ ప్లేయర్స్ రిప్లై షూటర్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ జాకీర్ హుసేన్, ట్రావెల్స్ అధినేత నాగరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎంతో మంది గొప్ప కళాకారులు, సాహితీ వేత్తలు ఉన్నారని చెప్పారు. కృషి, పట్టుదలతో యువతీ యువకులు ఆయా రంగాల్లో రాణించవచ్చన్నారు. ఎంతో మంది ప్రతిభ గల వ్యక్తులు సరైన ప్రోత్సాహం లేక వెనకబడి ఉన్నారని చెప్పా రు. ఇలాంటి వారికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం డైరెక్టర్ అఫ్జల్ భాయ్ మాట్లాడుతూ సమాజంలో మేక వన్నె పులులు ఉన్నారని అలాంటి వ్యక్తుల కథాంశంతో ఈ ఉల్ఫ్ షార్ట్ ఫిల్మ్ తీస్తున్నామని తెలిపారు. హీరో పవన్ మాట్లాడుతూ మనిషికి నైతిక విలువలు ఎంతో అవసరమన్నారు. దర్శకుని ఆలోచన మేరకు ఎంతో చక్కగా చిత్రీకరణ జరుగుతోందని చెప్పారు. పాటలు రాము, డీఓపీ ఎడిటింగ్ సరోజ, శైలజా నిర్వహించారు. కళాకారులు తాళ్లపల్లె ప్రసాద్, జార్జ్, వీవీ వర్మ, ఇస్మాయిల్, సుబ్బు, హరి, సురేంద్ర, సమీర్, శివ, నాగముని పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



మైదుకూరు జులై 16, ప్రభాతవార్త

మైదుకూరు మండల పరిధిలోని జి.వి సత్రం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆదివారం మైదుకూరు టౌన్ బద్వేలు రోడ్డులో గల ఎస్.యల్.ఆర్ హాస్పిటల్ వైద్యులు డా.మూలె రామ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరం నందు 100 మందికి షుగర్, బి.పి, ఈ.సి.జి, పరీక్షలు జరిపి వారికి అవసరమైన లిపిడ్ ప్రొఫైల్, హెచ్‌బిఎ 1సితో పాటు ఒక్కొక్కరికి 15వందల విలువగల మందులు అవసరమైన వారికీ ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఉచిత వైద్యం అందించి మందులు ఉచితంగా అంద చేసినందుకు డాక్టర్ రామ అనిల్ కుమార్ రెడ్డి ని ప్రజలు అభినందించారు.

## కృష్ణ అభిమానికి ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు అర్బన్ జులై 16, ప్రభాతవార్త



సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానులు గుమ్మడి రవికృష్ణ అధ్వ ర్యం లో కడప జిల్లా పోట్లదుర్తి గ్రామంలో వున్న సూపర్ స్టార్ కృష్ణ అభిమాని బి. శ్రీని వాసులు ప్రమాదంలో రెండు చేతులు విరిగి మంచానికే పరిమితం అయ్యారు కృష్ణ సీనియర్ అభిమానులు మహేష్ బాబు అభిమానులు అందించిన సహాయం 16116 గిద్దలూరు చెందిన శ్రీనివాస రెడ్డి, ప్రొద్దుటూరుకు చెందిన రమణ యాదవ దస్తగిరి ప్రొద్దుటూరు ఆల్ ఇండియా ఘట్టమనేని చారిటబులు ట్రస్ట్ ఖమ్మం కృష్ణ, మహేష్ బాబు అభిమానుల గ్రూప్ జూన్ నెల సహాయం పోట్ల దుర్తి శ్రీనివాసులుకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండె నిండా ఉన్న హీరో కృష్ణ అభిమానులు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా సోదర భావంతో ఆదుకోవడం జరిగిందన్నారు. కడప జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభిమానులు అందరు కలిసి ఇటువంటి మంచి కార్య క్రమాలు కొనసాగిం చాలని కోరారు. కార్యక్రమంలో హరికృష్ణ, రఫీ పాల్గొన్నారు

# హజ్ యాత్రలో మోక్ష మార్గం

మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి



గాలివీడు, జులై 16, ప్రభాతవార్త:

ముస్లిం మైనార్టీలు పవిత్రమైన హజ్ యాత్ర వెళ్లడం ద్వారా మోక్ష మార్గం లభిస్తుందని రాయచోటి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పూలు కుంట లోని మాజీ డీలర్ సీనియర్ టిడిపి నాయకుడు టోపీవల్లి సాహెబ్ హజ్ యాత్ర వీడ్కోలు సమావేశానికి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు సౌదీ అరేబియాలోని మక్కా అనే ప్రదేశం ఎంతో పవిత్రమైన స్థలమని పేర్కొన్నారు .తమ జీవితంలో ఒక్కసారి అయినా మక్కాను సందర్శించడం అనేది వారి జీవిత ఆశయమని తెలిపారు. ముస్లింల పరమ పవిత్రమైన మక్కాను సందర్శించడం ద్వారా పుణ్యం ప్రాప్తిస్తుందని కొనియాడారు .అనంతరం ఆయన టోపీవల్లి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి ,పూలు కుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు ఈశ్వర్ రెడ్డి, భద్రప్ప నాయుడు, మహమ్మద్ రియాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష, క్లస్టర్ ఇంచార్జిలు సత్యారెడ్డి ,వెంకట శివారెడ్డి,మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, మండల టిడిపి నాయకులు నాగేశ్వరరావు, రామానుజ ల్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, వీర రాఘవులు, వెంకట్రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మొండివారిపల్లెకు రోడ్డు

తంబళ్లపల్లె, జులై 16, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ మొండివారిపల్లెకు దశాబ్దాల కాలంగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై గత ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఈ సమస్యను పరసతోపు సర్పంచ్ శ్రీనివాసులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు సౌకర్యానికి రైతులకు పెద్దగంగుల్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, రామలింగారెడ్డి, ఆంజనేయరెడ్డిలు సహకరించడంతో ముమ్మరంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి. మొండివారిపల్లెకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి, సహకరించిన సర్పంచ్ శ్రీనివాసులు, రైతులకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ వారిపై ప్రశంసలు కురిపించారు.

# ముదివేడు రిజర్వాయర్ భూ నిర్వాసితులను ఆదుకొంటాం

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి



కురబలకోట, జులై 16 ప్రభాతవార్త:

మండలంలోని ముదివేడు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఓటిఎస్ కింద రూ.10లక్షలను ఆర్థికసాయం అందజేయనున్నట్లు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో ముదివేడు రిజర్వాయర్ భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే, మదనపల్లె ఆర్డీఓ మురళి, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కింద నష్టపరిహారం జాప్యం కావడంతో ఓటిఎస్ కింద ఒక్కొక్క బాధితునికి రూ.10లక్షలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వారికి ఆర్‌ఆండ్‌ఆర్ కింద కాకుండా ఓటిఎస్ కిందనే ప్రత్యేకంగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయించి పక్కాగృహాలను నిర్మించుకోవచ్చునని తెలిపారు. మేజర్లకు అధనంగా రూ.5లక్షలను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరలో వారి ఖాతాల్లో జమ కానున్నట్లు ఆయన తెలిపారు. భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకొంటామని ఎమ్మెల్యే వారికి బరోసా ఇచ్చారు. ఈసమావేశంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి ధనలక్ష్మి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, ఆర్‌ఐ సుగుణ, విఆర్‌ఓలు, భూ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం వేరుశనగ రైతుల ఎదురుచూపు

తంబళ్లపల్లె, జులై 16, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఏడాది కంటే ఓ మోస్తారు వేరువనగ పంట సాగు చేశారు. సకాలంలో వర్షాలు కురవడంతో వేరుశనగ పంట అప్పులు చేసి సాగు చేశారు. ఎకరాకు దుక్కి, విత్తనం, కూలీల ఖర్చుకు సుమారు రూ.10 నుంచి రూ.12వేల వరకు ఖర్చు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీలో వేరుశనగ సాగు చేయగా పంచాలమర్రి, కన్నెమడుగు, గోపిదిన్నె, గుండ్లపల్లి, ఎర్రసానిపల్లి, ఎద్దులవారిపల్లి, మర్రిమాకులపల్లి, రేణిమాకులపల్లి పంచాయతీలో అక్కడక్కడ వేరుశన సాగు చేశారు. విత్తనం వేసింది మొదలు ఇప్పటి వరకు వర్షం కురవకపోవడంతో వేసిన వేరుశనగ విత్తన మొలకలు వాడు ముఖం పడుతున్నాయి. వారం పది రోజుల్లో వర్షం పడకపోతే వేరుశనగ పంట రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

# 18న జగనన్న సురక్ష కార్యక్రమం

కలికిరి, జులై 16, ప్రభాతవార్త:

మండలంలోని మునోళ్లపంచాయతీలో ఈనెల 18న జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రేఖ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో 11 రకాలైన సర్టిఫికెట్లను ప్రజలకు ప్రజా ప్రతినిధుల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు.

# మండల సర్వేయర్ సస్పెండ్

కురబలకోట, జులై 16 ప్రభాతవార్త:

మండల సర్వేయర్ భువనేశ్వరిని సస్పెండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఉత్తర్వులు జారీ చేశారని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. కురబలకోట మండలంలో నేషనల్‌హైవే రోడ్డు పనుల నిమిత్తం రైతుల భూములను ప్రభుత్వం సేకరించింది. ఇందుకు సంబంధించి రైతుల నుంచి తీసుకోవాల్సిన క్లైమ్స్‌లను తదితర పనుల్లో నిర్లక్ష్య దోరణి అవలంభించినందుకు ఆమెను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సంతాన లక్ష్మీ గౌరీ మాతకు ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, జులై 16, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయానికి సమీపంలోని సంతాన లక్ష్మి గౌరీ మాతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు శుచితో ఉపవాసంతో గౌరీమాతకు సంతాన ప్రాప్తి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి సాష్టాంగ ప్రమాణం చేసి వరపడి ముడుపులు కట్టారు. వారి పేరుపై ఆలయ పూజారి శేఖర్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ గౌరీ మాత పూజకు పలు ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చారు.

## నిధులు దుర్వినియోగం పై విచారణ చేపట్టాలి



వాల్మీకిపురం, జూలై 16 ప్రభాతవార్తః

మండలంలోని చింతపర్తి మేజర్ పంచాయతీ పరిధిలో సంబంధిత సర్పంచి ప్రభుత్వ పంచాయతీ నిధుల దుర్వినియోగంకు పాల్పడ్డారని ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని పంచాయతీ వార్డు సభ్యులు డిమాండు చేశారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మేజర్ పంచాయతీకి చెందిన పదిమంది వార్డు సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సర్పంచి మహిత, సర్పంచి భర్త శేషాద్రిరెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. వీరు అధికార దుర్వినియోగం కు పాల్పడుతున్నారని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజలకు అసౌకర్యాన్ని గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సర్పంచి భర్త పంచాయతీ కార్యాలయంలో అందరిని బెదిరించి అసభ్య పదజాలంతో మాట్లాడటం లాంటి విషయాలు పాల్పడుతున్నారని తక్షణమే కలెక్టర్ స్పందించి ఆమె భర్తపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. వీరిపై చర్యలు తీసుకోని పక్షంలో ప్రజల ఆధ్వర్యంలో న్యాయ పోరాటానికి దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు చింతల వెంటరమణారెడ్డి, ఉప సర్పంచి ద్వారకనాథ్‌రెడ్డి, ఉమాదేవి, కళ్యాణి, శ్రీనివాసులు, భరత్‌కుమార్, ముబారక్, రవీంద్రారెడ్డి, భూదేవి, రమణమ్మ, వైస్‌ఎంపీపీలు వెంకటరమణ, కిరణ్‌కుమార్, నాయకులు, రమేష్, లక్ష్మీనారాయణరెడ్డి చెంగల్‌రెడ్డి, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ



వాల్మీకిపురం, జూలై 16 ప్రబాతవార్తః

స్థానికంగా నిర్వహిస్తున్న సాయి నారాయణ సేవ నిత్య అన్నదాన పథకానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలం ఎర్రగుంటపల్లె పంచాయతీ సర్పంచి చంద్రారెడ్డి ఆయన సతీమణి నీరజా దంపతులు సాయినారాయణ సేవ నిత్య అన్నదాన పథకానికి సంబంధించి రూ.50వేలు నగదు ఎమ్మెల్యేకు అందించారు. ఈమొత్తం నగదును నిరుపేదల అన్నదానానికి వెచ్చించాలని వారు కోరారు. అనంతరం ఎమ్మెల్యే దాతలను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజంలో మనవంతు సేవ అందించాలని మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈకార్యక్రమంలో పీలేరు సర్పంచి హబీబ్‌బాషా, నాయకులు సురేష్, లక్ష్మన్న, మురళిప్రసాద్, ట్రస్టు సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 31న పౌర్ణమికి ప్రత్యేక బస్సులు

పీలేరు, జూలై 16 ప్రభాతవార్తః

జూలై 31 సోమవారం రాత్రి మొదలై మంగళవారం రాత్రి వరకు ఉంటుంది. అందువలన పీలేరు నుంచి మంగళవారం ఉదయం 5గంటలకు అరుణాచలం గిరిప్రదక్షణ పౌర్ణమి ఘడియలలో పగటిపూట ప్రదక్షణ చేసుకుని రాత్రికి పీలేరుకు చేరుకోవచ్చును. కావున భక్తులు ప్రయాణికులు ఒకే రోజులో ప్రయాణం ముగించుకోవచ్చు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం బండ్లకుమార్ కోరారు. టిక్కెట్ ధర రూ.625లు మాత్రమే.

## పీలేరు పట్టణ అభివద్ధికి సహాయ సహకారాలు అందిస్తాం

పీలేరు, జూలై 16 ప్రభాతవార్తః



దినదినాభివద్ధి చెందుతున్న పీలేరు పట్టణం అభివద్ధికి పూర్తి సహాయ సహకరాలు అందిస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీ ఇచ్చినట్లు సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని కడప మార్గంలో గల ఎంఎం ఫంక్షన్ హాలు నందు ఒకార్యక్రమానికి హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరు సర ్పంచి హబీబ్‌బాషా కలిశారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఇంట చేపట్టిన మొక్కల పెంపకానికి మరో 5వేల మొక్కలు అనందగా మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

## ఈ నెల 30న ఐక్య కార్యాచరణ జయప్రదం చేయాలి

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.రెడ్డిబాబు

కడప వైద్యవిభాగం, జులై 16, ప్రభాతవార్త:



పార్లమెంటు సమావేశాలలో ప్రత్యేక హోదాపై ప్రధాని మోదీ ఏపీ పట్ల, ఏపీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక హోదా, విభజన హామీల పట్ల చర్చ పెట్టి రాష్ట్రానికి న్యాయం చేయాలని రాయలసీమ జేపీసీ ఛైర్మన్ డి.రెడ్డిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన చట్టం హామీలు ఈ పార్లమెంటు సమావేశాలలో ఇవ్వాలని లేనిపక్షంలో అధికార పక్షం, ప్రతిపక్షం రాష్ట్ర భవిష్యత్తు కోసం తక్షణమే రాజీనామా చేయాలని జై ఆంధ్ర జేఏసీ పిలుపునిచ్చిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చే వరకు ఉద్యమాలు ఆగవన్నారు. ఈనెల 30వ తేదీన అన్ని పార్టీలు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలందరిని కలుపుకొని ఐక్య కార్యాచరణ కడపలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరుగుతుందని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, డా.శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, కడప జై ఆంధ్ర జేపీసీ ఛైర్మన్ ఓర్సు వీరభాస్కర్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయాలను తుంగలో తొక్కుతున్న జగన్

సిపిఐ నాయకుల నిరసనలు




మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :

తండ్రి ఆశయాలను తుంగలో తొక్కుతున్న జగన్ అంటూ సిపిఐ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని అనీబిసెంట్‌సర్కిల్ వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకంటే పదవులో ముఖ్యం అనుకొంటున్న పాలకులు అని ఏద్దేవా చేశారు. రాయచోటీ, మదనపల్లె ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారన్నారు. కడప-బెంగుళూరు రైల్వేలైన్ రాయచోటీ మీదుగా మళ్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కలలను,ఆశాయలను నెరవేర్చుతామని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా తండ్రి ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. బెంగుళూరు కడప రైల్వేలైన్ ఉంటే వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈమార్గంలో రైల్వేలైన్‌కు శంకుస్థాపన చేసి 13ఏళ్ళు అవుతున్నా పట్టించుకోలేదన్నారు. ఈ మార్గం రైల్వేలైన్ పులివెందుల మీదుగా మార్చుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గసభ్యులు టి.క్రిష్ణప్ప, సాంబశివ, నాయకులు మురళి, దేవా, తిరుమల, సూరి, శోభ, రెడ్డప్ప, రవి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంటులో టిడిపి గెలుపు ఖాయం

మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :



రాజంపేట పార్లమెంటు టిడిపి అభ్యర్థి గంటా నరహరి గెలుపు ఖాయమని రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. ఆదివారం రాజంపేట ఎంపి అభ్యర్థిని కలసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణంలో మొదటిసారిగా ఫ్లైడ్‌లైట్లు వెలుగులో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించిన నిర్వాహకులు గాజుల శ్రీకాంత్‌ను ఆయన అభినందించారు.

## వాలెంటరీ వ్యవస్థకు పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి

రామసముద్రం, జులై 16 ప్రభాతవార్త:



ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి, ఆలోచించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలెంటరీ వ్యవస్థను నీచంగా, కించపరిచి మాట్లాడిన పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని మండల సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రతి వాలంటరీ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేయడమేకాకుండా, ప్రతి వ్యక్తికి అవసరమైన వైద్యం అందించడంలో సాయం చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కరోనా సమయంలో పక్కరాష్ట్రంలోని అధికారులు మన రాష్ట్రంలోని వాలంటీర్ల వ్యవస్థ చేసే సేవలను కొనియాడుతుంటే మన రాష్ట్రంలో ఉన్న పవన్‌కళ్యాణ్ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసంగా లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపిస్తాయని, మేము ఓ సైనికుల్లా పనిచేసి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసి తీరుతామని నిగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురందేశ్వరీని కలిసిన చలపతి

రామసముద్రం, జులై 16 ప్రభాతవార్త:



విజయవాడలోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరిని మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షులు చలపతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పురందేశ్వరీతో కొద్దిసేపు పార్టీ పటిష్టతపై ప్రస్తావించారు. మదనపల్లెలోని బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించినట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికోసం మరింత కృషి చేయాలని చలపతికి సూచించినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరలో మదనపల్లెలో పర్యటిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 112మందికి ఉద్యోగాలు



కురబలకోట, జులై 16 ప్రభాతవార్త:

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 112మందికి ఉద్యోగాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు. ఈ జాబ్‌మేళాలో టాటాపవర్, విస్ట్రోన్ బిగ్‌సన్, స్నీడర్ ఎలక్ట్రిక్ కంపెనీలు సంయుక్తంగా ఇంటర్వూలు నిర్వహించాయి. 197 మంది నిరుద్యోగులైన యువత పాల్గొనగా 112మందికి ఉద్యోగాలు లభించినట్లు ప్లేస్‌మెంటు ఆపీసర్ కేదార్‌గౌరవ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ప్లేస్‌మెంటు ఆపీసర్, అధ్యాపకులు అభినందించారు.

# ఫలించిన వైద్య విద్యార్థుల కృషి

కడప కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:



రాష్ట్ర వైద్య విద్యార్థులకు పీజీ కౌన్సెలింగ్ బి కేటగిరి సీట్ల పంపకంలో జరుగుతున్న నష్టం గురించి వైద్య విద్యార్థుల నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వారి అభ్యర్థలను విన్న ప్రభుత్వం స్పందించి ఎన్‌ఎంసీ నియమాల ప్రకారం 85% సబ్ కేటగిరి-1 సీట్లు, వంద శాతం కన్వీనర్ కోటా సీట్లు స్థానిక విద్యార్థులకు ఇవ్వాల్సిందిగా తెలిపింది. దీనికి సంబంధించి త్వరలో జీవో విడుదల చేస్తామని రాష్ట్ర వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రకటనతో ఏపీ రాష్ట్ర వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రకారం స్థానిక విద్యార్థులకు న్యాయం జరుగుతుందని విద్యార్థుల నాయకులు డా.సాగర్ కుల్లాయిరెడ్డి తెలిపారు.

# మిట్స్ ఐడియా తాన్ పోటీలు

కురబలకోట, జులై 16 ప్రభాతవార్త:



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మిట్స్ ఇన్నోవేషన్ సెల్ వారు మిట్స్ ఐడియా తాన్ 1.0 ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీలో గల ఐడియాలను ఇందులో పంచుకోవడానికి ఈ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల్లో ఎన్నో పరిష్కారం కాని సమస్యలను విద్యార్థులు తీసుకొని వాటి పరిష్కారం టెక్నాలజీ అనుబవంతో పరిష్కరించేందుకు ఇందులో వివరిస్తారని తెలిపారు. ఈ పోటీలలో బిటెక్, ఎంసిఏ, ఎంబిఏ విద్యార్థులు టీమ్‌లుగా ఏర్పడి 79 ఐడియాలను పంచుకోగా ఐదు టీమ్‌లకు టాఫ్ త్రిలో వచ్చాయని తెలిపారు. మొదటి బహుమతి నగదు రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, మూడవ బహుమతి రూ.1000లకు విద్యార్థులకు అందజేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశాంసాపత్రాలు కూడా అందజేసినట్లు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

# విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలి



కురబలకోట, జులై 16 ప్రభాతవార్త:

ఇంజనీరింగ్ విద్యార్థులు స్కిల్స్ పెంపొందించుకుంటే రాణిస్తారని గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి అన్నారు. వర్డ్‌యూత్ స్కిల్‌డేను పురష్కరించుకొని కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగి ఉపాధి అవకాశాలు పొందాలంటే నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. యువతకు ఇది ఉపాధి మంత్రమని సూచించారు. ముఖ్య అతిధి కెనరాబ్యాంకు చీఫ్‌మేనేజర్ సుకంత చంద్రా పాండా మాట్లాడుతూ నైపుణ్యం స్వాలంబన కలిగించడమే కాకుండా మన చుట్టూ ఉన్నవారిని కూడా ఉపాధి కల్పిస్తుందన్నారు. విద్యార్థులు వాటిని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్‌ఆర్‌ఎన్ ఎంరెడ్డి, డాక్టర్ మీనాజ్ చందనా తేజా తదితరులు పాల్గొన్నారు.

## నేడు చౌడేశ్వరీ జయంతి ఉత్సవాలు

రామసముద్రం, జులై 16 ప్రభాతవార్త:



మండలంలోని శ్రీ చౌడేశ్వరీ జయంతి ఉత్సవాలను సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ తెలిపారు. మండలంలోని గుంతలపేటలో వెలసియున్న శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో ఉత్సవాలను ఉదయం 8గంటలకు అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, స్వామికి విశేష అలంకరణలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ తెలిపారు. ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# పీడి రామాకు ఘనసన్మానం



మదనపల్లెక్రైం, జులై 16 ప్రభాతవార్త:

పట్టణంలోని గొళ్ళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేసిన ముక్కిడి రామ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. ఆదివారం పదోన్నతి పొందిన హెచ్‌ఎంకు రామాకు అన్నమయ్యజిల్లా పిఈటి, పీడిల సంఘం తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాయామ విద్యకు, విద్యాభివృద్ధికిచేసిన కృషిని కొనియాడారు కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, రెడ్డన్నశెట్టి, సుబ్బారెడ్డి, సంఘం నాయకులు అన్సన్‌బాషా, చిత్తూరు జల్లాపిఈటిపిడి సంఘం నాయకులు కరుణానిది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

క్షణాల్లో చేధించిన పోలీసులు

కలికిరి, జులై 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని టి.బి.రోడ్డులో షాపు ముం దు ఉంచిన ద్విచక్ర వాహనం చోరీకి గురైందని బాధి తుడు నాగేష్ పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఎస్సై ఎస్.కె.ర హీముల్లా, ఏఎస్సై మధు సూదనాచారిని ద్విచక్ర వాహనం చోరీపై వెంటనే దర్యాప్తు ముమ్మరం చేయాలని ఆదేశించారు. రంగంలోకి దిగిన ఏఎస్సై పట్టణంలో ఉన్న అన్ని సీసీ పుటేజీలను పరిశీలించారు. దీంతో దుండగులు చోరీ చేసిన ద్విచక్ర వాహనాన్ని ఆర్ఎన్ఆర్ కల్యాణమండపం వద్ద వదిలి వెళ్లిపోయినట్లు ఏఎస్సై గుర్తించారు. వెంటనే ఏఎ స్సై ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని బాధితుడు నగేష్‌కు అప్పగించారు. ద్విచక్ర వాహనం చోరీకి గురైన వెంటనే వాహనాన్ని గుర్తించి బాధితుడికి అప్పగించడంతో పోలీసుల పనితీరుపై మండల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

– జేఏసీ కోఆర్డినేటింగ్ కన్వీనర్ కేవీ రమణ



కడప కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:

ఉద్యోగస్థుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కలిసి కృషి చేస్తామని ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ వెల్లడించింది. తాడేపల్లి సీఎస్ఆర్ రెసిడెన్సీలో ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఆధ్వర్యంలో ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మాణం జరిగింది. కమిటీ ఛైర్మన్‌గా ఎం.సునీల్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కన్వీనరుగా డా.రాజశేఖర్, సెక్రటరీగా డా.దేవరకొండ వెంకటేశ్వర్లు, స్టీరింగ్ కోఆర్డినేటర్ కన్వీనర్‌గా కె.వి.రమణ, చీఫ్ ప్యాట్రెన్ ఎ.వి.కిరణ్, అడ్వైజర్‌గా డి.రత్న ప్రదీప్‌లను ఎన్నుకున్నారు. కోకన్వీనరుగా బాబు మోజెస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.అనిల్‌కుమార్, ఆర్అండ్‌బీ మహిళా విభాగం ప్రెసిడెంట్ శ్రీమతి రాజ్యలక్ష్మి, హెడ్ క్వార్టర్ ప్రెసిడెంట్ సుధాకర్ బాబు, రాఘవులను ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని 22 అసోసియేషన్లు జేఏసీగా ఏర్పడింది. ఏపీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు జీవో ఎంఎస్ 5 ద్వారా ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కొనసాగించాలని జేఏసీ కోఆర్డినేటింగ్ కన్వీనర్ ఏపీఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ తెలిపారు. 85వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లు కొనసాగించాలన్నారు. కడప జిల్లా నుంచి జేఏసీలో నలుగురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్థుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిబద్ధతతో పనిచేస్తుందని చెప్పారు.

## యువగళం పాదయాత్రతో సైకిల్ జోరు

**– యువతలో నూతనోత్తేజాన్ని నింపిన నారా లోకేష్**

**సంబేపల్లె, జులై 16, ప్రభాతవార్త:**



యువగళం పాదయాత్రతో టీడీపీ శ్రేణుల్లో జోష్ పెరిగి అదే ఊపుతో సైకిల్ జోరు అందుకుందని యువగళం పాదయాత్ర కమిటీ సభ్యుడు కూనాసి హరి యాదవ్ తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ప్రారంభించిన జనవరి 25వ తేదీ నుంచి నారా లోకేష్ వెంట అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను, మహిళలను, రైతులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ రాబోయే తెదేపా పాలనలో వారిని ఆదుకునేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలు, యువత, రైతుల నుంచి పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. 2వేల కి.మీ పాదయాత్ర పూర్తి కావడంతో ఇందుకు స్ఫూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకం ర్యాలీలు, చైతన్య సదస్సులు, జ్యోతి ప్రజ్వలన వంటి కార్యక్రమాలు చేపట్టి నీ వవెంటే మేమున్నామంటూ టీడీపీ శ్రేణులు కదం తొక్కాయన్నారు. లోకేష్ తెదేపా నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించే అధికారులను హెచ్చరిస్తూ తమ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత

**కుంటుపడుతున్న పట్టణ అభివృద్ధి పనులు**



**మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిగా ఉన్న మదనపల్లె మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత వెంటాడుతోంది. దీంతో పట్టణ అభివృద్ధి పనులు కుంటుపుడుతున్నాయంటూ పలువురు చెబుతున్నారు. ప్రధానంగా మదనపల్లె మున్సిపాలిటిలో నలుగురు అకౌంటెంట్స్, ఇద్దరు జూనియర్ అకౌటెంట్లు ఉండాల్సిందిగా ప్రస్తుతం ఒక అకౌటెంట్ ఉద్యోగి కూడా లేకపోవడం తో గుత్తేదారులు, బిల్లులు కావాల్సిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న అకౌంటెంట్ ఉద్యోగి కూడా ఒకటన్నర నెల క్రితం బదిలీ కావడంతో ఇప్పటి వరకు ఆ ఫోస్టు కూడా భర్తీకి నోచుకోలేదు. దీంతో పాటు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఇద్దరు డిఈలు, ముగ్గురు ఏఈలు ఉండాల్సిందిగా కేవలం ఇద్దరు ఏఈలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరిలోనే ఒకరికి ఇన్‌చార్జ్ డిఈగా బాధ్యతలు అప్పగించారు. ఇద్దరు ఇంజనీర్లతో అభివృద్ధి పనులు వేగవంతానికి నోచుకోలేకపోతున్నాయి. శానిటరీ విభాగంకు సంబంధించి ముగ్గురు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఉండాల్సిందిగా ఒకరు కూడా లేకపోవడంతో శానిటరీ విభాగం కూడా కుంటుపడుతోంది. ఇక టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించి టిపిఓ పోస్టు భర్తీకి నోచుకొక గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఉన్నతాధికారులు చొరవ చూపి మున్సిపాలిటిలో ఉద్యోగుల కొరతను భర్తీ చేయాల్సి ఉందని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు.

## ఉన్నత విద్యకోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**వేంపల్లె, జులై 16, ప్రభాతవార్త ః**

ప్రతి గ్రామీణ విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించేందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అందుకు అనుగుణంగా మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తోందని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలిలు పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు ఆధ్వర్యంలో ప్రణాళిక, అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ కళాశాల సర్వతోముఖాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఉత్తమంగా రాణించే విద్యార్థులకు, వారి ప్రతిభను వెలికి తీసేందుకు నగదు బహుమతి ప్రదానం చేసేందుకు తీర్మానించినట్లు తెలిపారు. అంతేకాకుండా కళాశాల ఆవణలో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహణ కోసం సెమినార్ హాల్, వసతి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, పీఆర్వో డాక్టర్ బాలనారాయణ, అధ్యాపకులు గంగాధర్, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమానికి కూలర్ వితరణ

**బద్వేలు అర్బన్, జులై 16 ప్రభాతవార్త :**



పట్టణంలోని నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాధ వృద్ధులకు 6 వేల రూపాయలు విలువ చేసే కూలర్‌ను బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సతీమణి, వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు పత్తి రమాదేవి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ అనేక రకాలుగా ఆదరణ కోల్పోయిన అనాధ వృద్ధులకు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ వారి బాగోగులు చూసుకోవడం ఎంతో అభినందనీయం అన్నారు. వృద్ధాశ్రమానికి కూలర్‌ను తమ వంతు వితరణ చేయడం జరిగిందని, ఆశ్రమంలో వృద్ధులకు కాలక్షేపం కొరకు టీవీని కూడా వితరణ చేస్తామన్నారు. ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి వారికి సహాయ సహకారాలు అందజేయాలన్నారు.

## శిల్పారామంలో విద్యార్థుల నృత్యాలు




**కడప కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:**

శిల్పారామంలో పాఠశాల విద్యార్థుల నృత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్సా మూవీ పద్మాకర్ సహకారంతో కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై విద్యార్థులు సినీ నృత్యాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## వైఎస్ఆర్ పెళ్లికానుకలో వివక్ష ఎందుకు

**వేంపల్లె, జులై 16, ప్రభాతవార్త ః**



వైఎస్ఆర్ పెళ్లికానుక విషయంలో వివిధ మతాలు, కులాల మధ్య జగన్ ప్రభుత్వం వివక్ష చూపడం సమంజసం కాదని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మూడేళ్ల వైఎస్ఆర్ పెళ్లికానుక పథకాన్ని అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్నప్పటికీ వివక్ష చూపడం సమంజసం కాదన్నారు. వైకాపా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీ, క్రిష్టియన్ మైనార్టి చెల్లెమ్మల వివాహానికి వైఎస్ఆర్ పెళ్లికానుక పేరుతో రూ.లక్ష ఆర్థికసాయం చేస్తుండగా బీసీ చెల్లెమ్మల వివాహానికి రూ.50వేలు మాత్రమే ఇవ్వడం అన్యాయం అన్నారు. బీసీలుగా పుట్టడమే వీరు చేసిన పాపమా అని ఆయన ప్రశ్నించారు. వివక్ష లేకుండా వైఎస్ఆర్ పెళ్లికానుక అమలు చేయాలని ఆయన కోరారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికి లేని విధంగా జగన్‌రెడ్డి భద్రతకు 63మంది మహిళా కమాండోలను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారన్నారు.

## వర్షం కోసం గంగమ్మ తల్లికి పూజలు

**దువ్వూరు, జులై 16, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని అశోక్‌నగర్ వీధికి చెందిన ప్రజలు ఆదివారం వర్షాలు కురవాలని కోరుతూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బోనాలు నిర్వహించారు. అశోక్‌నగర్ వీధి నుంచి పెద్దఎత్తున మహిళలు బోనాలు తీసుకెళ్లి గంగమ్మకు సమర్పించారు. అలాగే పురుషులు 1001 బిందెల నీటితో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. వర్షాలు ఆలస్యమైనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు గంగమ్మకు పూజలు నిర్వహించారు.

## బలిజపల్లెలో గంగమ్మ జాతర అంకురార్పణకు తరలివచ్చిన భక్తులు

**రాజంపేట అర్బన్, జులై 16 ప్రభాతవార్త**



ఎట్టకేలకు బలిజపల్లె గంగజాతర ఖరారైంది. ఈనెల 20 గురువారం జాతర నిర్వహించేందుకు ఆదివారం చాటింపు చేశారు. గంగమ్మ జాతర అంకురార్పణకు భక్తులు పోటెత్తారు. పోతు ఊరేగింపులో యువకులు విన్యాసంతో ముందే జాతర వచ్చినట్లు కనిపించింది. గత 10 రోజులుగా ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. ఇక ప్రతియేడాది బలిజపల్లె, నారపురెడ్డిపల్లె, తుమ్మల అగ్రహారం గ్రామాల ప్రజలు సమిష్టిగా చర్చించి ఉగాది లోపే జాతర నిర్వహించేలా నిర్ణయం జరిగింది. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలతో 3 గ్రామాల నేతలు, జాతర నిర్వాహకులు మాట్లాడిన అనంతరం డిఎస్‌పి చైతన్యతో కలిసి ఈ నిర్ణయానికి వచ్చారు. జాతర అంకురార్పణకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చినా ప్రశాంతంగా జరిగింది. ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న బలిజపల్లె జాతర అంకురార్పణ, చాటింపు, ఊరేగింపు జరగడంతో ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హెల్త్‌క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెండ్లిమర్రి, జులై 16, ప్రభాతవార్త:**



కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ను ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బాలయ్య, పొలతల ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, పెండ్లిమర్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్‌ను గద్దె దింపడమే జనసేన లక్ష్యం కావాలి

**రాష్ట్ర నేత హరిప్రసాద్, అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి, అతికారి దినేష్**



**రాజంపేట అర్బన్, జులై 16 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసి అవినీతి అరాచక పాలనతో విధ్వంసాన్ని సృష్టిస్తున్న జగన్ సర్కార్‌ను తుదముట్టించడమే జనసైనికుల లక్ష్యం కావాలని ఆ పార్టీ రాష్ట్ర నేత, శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ హరిప్రసాద్, రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణలు పిలుపునిచ్చారు. పవనన్న ప్రజాబాట 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మన్నూరు ఉదయగిరి ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వజ్రం కళ్యాణమండపంలో నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలను పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం జనసైనికులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్‌పార్టీ అవినీతి అరాచక పాలనపై కరపత్రాలు పంపిణీ చేసి చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ప్రజల్లో జగన్ సర్కార్ పట్ల ఉన్న వ్యతిరేకతను చూస్తే రానున్న రోజుల్లో ఆపార్టీకి ప్రజలకు చరమగీతం పాడేలా ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2024 ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తారని పేర్కొన్నారు. అతికారి దినేష్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు, ఉచితంగా గ్యాస్ సిలిండర్‌లు, చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్‌లు, కాపులకు 9వ షెడ్యూల్ ద్వారా రిజర్వేషన్‌లు కల్పిస్తామన్నారు. రాజంపేట నియోజకవర్గంలో అన్నివిధాల అభివృద్ధి చేయడమే పార్టీ కోసం పయనిస్తున్న నేతలందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జి కె.వినోద్‌రెడ్డి, నియోజకవర్గ నేతలు ముఖరంచంద్, పోలిశెట్టి శ్రీనివాసులు, రామా శ్రీనివాసులు, రాటాల రామయ్య, వెంకటేశ్వర్‌రావు, కీర్తన, బండ్ల రాజేష్, ఆకుల నరసయ్య, గురివిగారి వాసు, భాస్కర్‌పంతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాముని సన్నిధిలో ఎమ్మెల్సీ రామచంద్రయ్య

**ఒంటిమిట్ట జులై 16 ప్రభాతవార్త:**



స్థానిక కోదండరామాలయాని ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ రామచంద్రయ్య సందర్శించారు. ఈ సందర్భంగ ఆలయ అర్చకులు వీణారాఘవాచార్యులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఆదికారులు పాల్గొన్నారు.

## భూకబ్జాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్**



**బద్వేలు అర్బన్, జులై 16 ప్రభాతవార్త :**

చెన్నంపల్లె రెవిన్యూ సర్వే నెంబర్ 1393 రిజిష్టర్ భూమి నందు తహసీల్దారు, సీఐలు అది ప్రైవేట్ భూమి అని నిర్ణయించినప్పటికీ ఒక వ్యక్తి అతని అనుచరులు భూ కబ్జా గ్యాంగ్ ముఠా దందాలు చేస్తూ దౌర్జన్యం చేస్తున్న వారిపైన వెంటనే ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగనపల్లి లక్ష్మీదేవి వారి పూర్వీకుల నుండి తమకు సంబంధించిన రిజిష్టర్ భూమి సాగు చేసుకుంటున్న భూమికి ఓ వ్యక్తి అనుచరులు భూ కబ్జాలకు పాల్పడి వారి కంచెను ధ్వంసం చేసి లక్షల రూపాయలు నష్టం కలిగించిన వారిపైన తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కంప కతవను కాల్చారని, కంది పంటకు నిప్పు పెట్టారని, గతంలో వారిపైన భూ కబ్జాల కేసులు నమోదయ్యాయని, ఇప్పటి వరకూ వారిని అరెస్ట్ చేయకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా వారికి న్యాయం జరిగేలా సంబంధించిన అధికారులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు, ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.సి.మునెయ్య, ఒ.ఎస్.వి.ప్రసాద్, పిచ్చయ్య, ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బమ్మ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాన్ బాష, డివైఎఫ్ఐ అధ్యక్షులు ముడియం చిన్ని, ఆటో యూనియన్ కార్యదర్శి రమణయ్య, అనంతమ్మ, గౌతమి, మస్తాన్, రాయప్ప, ఇబ్రహీం, సుబ్బరాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం




**పీలేరు, జులై 16 ప్రభాతవార్త:**

స్తానిక లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచివ కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈవైద్యశిబిరంలో తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ ఆసుపత్రి వైద్య సిబ్బందిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 35 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి తిరుపతి ఆసుపత్రికి పంపామని లయన్సుక్లబ్ ప్రెసిడెంట్ సదాశివరెడ్డి తెలియజేశారు.కంటి జబ్బులు ఉన్నవారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్సుక్లబ్ సభ్యులు ప్రసాద్,మహేష్‌గుప్తా, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న ముత్తు మారమ్మ జాతర



**నందలూరు, జులై 16 ప్రభాతవార్త**

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని అరవపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ముత్తుమారమ్మ జాతర ఆగస్టు 12, 13, 14 జారులుగా ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 12న గ్రామోత్సవం, 13న జాతర, 14న పాల పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కమిటి సభ్యులందరు కలిసి ఆదివారం ఆలయం ప్రాంగణంలో కరపత్రాలు విడుదల చేశారు.

## బి.కోడూరులో ఘనంగా పోలేరమ్మ జాతర

**పోరుమామిళ్ళ రూరల్, జులై 16 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన బి.కోడూరు శ్రీకోదండ రామాలయం, శ్రీ పోలేరమ్మ విగ్రహం, గుడి ప్రతిష్ట జరిగిన 41 రోజులు అయిన సందర్భంగా ఆదివారం పోలేరమ్మ జాతర జరిగింది. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ.రమణారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు ఓ. రామచంద్రారెడ్డి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తిప్పలూరు రామ సుబ్బారెడ్డి, తెదేపా నేతలు పోలిరెడ్డి, తిప్పలూరు రామ్మోహన్ రెడ్డి, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, చాట్ల ప్రసాద్, చాట్ల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**చిన్నమండెం, జులై 16ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పండాడి పంచాయతీ 146 సర్వే నెంబర్లు ప్రభుత్వ స్థలం 20.57 ఎకరాలు అందులో 1984 సంవత్సరంలో ఇరగంరెడ్డికి 1.14 ఎకరాలు పకీర్ సాహెబ్‌కి 50 సెంట్లు భూమిని గతంలో ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆ భూమిని వారికి సర్వే చేసి వారికి అప్పగించి మిగతా స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకునేందుకు శనివారం రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన తిరుపాల్‌రెడ్డి, స్వర్ణలత, వెంకటరామిరెడ్డి, రెవెన్యూ సిబ్బందిని అడ్డుకొని రెవెన్యూ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించినందుకు తహశీల్దార్ శ్రీరాములు నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు పేర్కొన్నారు.

## యల్లమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్



**వీరబల్లి, జులై 16, ప్రభాతవార్త ః**

మండలంలోని వంగిమల్ల కస్పాలో ఇటీవల కొత్తగా నిర్మించిన ఎల్లమ్మ దేవతను ఆదివారం రజెంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఉబయ జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. గత వారం రోజులుగా అమ్మవారి జాతర ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలు స్థానిక నాయకులు, గ్రామ పెద్దల అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆకరిరోజు అయిన ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బోనాలు పట్టి మూగ జంతువులను బలి ఇచ్చారు. ఈ కార్రయమానికి ప్రత్యేకంగా ఎమ్మెల్యే , జడ్పీ చైర్మన్ హాజరై అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు వీరికి సలువాలు కప్పి పూలదండలతో సన్మానించడం జరిగింది. అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్ర నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ శివరామ, రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకుడు గాలివీటి. మదన్ రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకుడు గాలివీటి. వీర నాగిరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, వీరబల్లి సొసైటీ అధ్యక్షుడు కల్లూరి.రామ్మోహన్ రెడ్డి, పెద్దివీడు సొసైటీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు మధుసూదన రెడ్డి, జయచంద్ర రెడ్డి, గాలివీటి ధర్మారెడ్డి, టీడీపీ మండల సీనియర్ నాయకుడు తటిగుట్ల. శ్రీధర్ రెడ్డి, కులయ్ రెడ్డి, బాబు రెడ్డి , వి.అర్.డి.యస్ సురేంద్ర రెడ్డి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

**పులివెందుల రూరల్, జులై 16, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్షగా, ప్రతి ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు చేరువ చేస్తూ సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అవసరమయ్యే 11రకాల సర్టిఫికెట్లను ప్రతి వార్డులోనూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందజేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలపై పవన్‌కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు మానుకుంటే మంచిదన్నారు. వైకాపా అమలు చేస్తున్న పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు కూడా అభినందించాలన్నారు. రానున్న రోజుల్లో ఇప్పుడు ఉన్న పథకాల కంటే మరెన్నో నూతన పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే తీసుకువస్తారని, 2024 ఎన్నికల్లో మన ప్రియతమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హాల్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## దేవరాయ నల్ల గంగమ్మ తల్లికి పోటెత్తిన భక్తులు



**సంబేపల్లె, జులై 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలో వెలసిన శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ తల్లికి ఆదివారం వేకు జామునుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**– టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



**చిన్నమండెం, జులై 16ప్రభాతవార్త:**

మండలంలోని పడమ టికోన గ్రామం బోడిరెడ్డి గా రిపల్లెలో శ్రీశ్రీ విరూపాక్షమ్మ బోనాల పండుగ సం దర్భంగా రాయచోటి నియో జకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం వేలాది మందికి భారీ విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఇలా విందు ఏర్పాటు చేయడం ఆయనకు అలవాటుగా మారింది. అందులో భాగంగా ఈ విందు కార్యక్రమంలో ఆయన పిలుపు మేరకు నియోజకవర్గం నుండి కాక అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. దీంతో బోడిరెడ్డి గారిపల్లి జనసంద్రుంగా మారింది. ఈ విందుకు హాజరైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ నల్లారి కిషోర్‌కుమార్, పుంగనూరు టిడి పి ఇన్‌ఛార్జ్ చల్లాబాబు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, రాజంపే ట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంట నరహరి, తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే లక్ష్మీ దేవమ్మ, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. తులసిరెడ్డికి, అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కోడూరు గ్రంధాలయంలో చదువు అంటే మాకిష్టం

**రైల్వేకోడూరు రూరల్, జులై 16 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంధాలయంలో చదువు అంటే మాకిష్టం కార్యక్రమం గ్రంధాలయ అధికారి ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చదువు అంటే మాకిష్టం అనే చిన్నారుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మేధోసంపత్తి చక్కటి విద్యాభ్యాసం తదితర అంశాలపై విద్యార్థులను రేకెత్తించవచ్చని గ్రంధాలయ అధికారి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.